# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 427 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.01.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## రాష్ట్రంలో కొత్త డిస్కమ్ ఏర్పాటుకు సీఎంరేవంత్ నిర్ణయం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

తెలంగాణ రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటుకు సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ శాఖ ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణల అమలుకు సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్త డిస్కమ్ పరిధిలో వ్యయసాయానికి ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు, కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలపై సీఎం సమీక్షించారు.

## సిగాచి పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

హైదారాబాద్తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన సిగాచి పరిశ్రమ ఘోర పేలుడు ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. సిగాచి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించలేదని న్యాయవాది కె.బాబూరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని ఫిటిషన్‌లో పేర్కొన్నారు బాబూరావు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం చేశారు. సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకూ అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై సీఎం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన ఘోర పేలుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని పిటిషనర్ కోరారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143మంది కార్మికులు ఉన్నారని సిగాచి పరిశ్రమ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొందని ఆయన తెలిపారు. అయితే, వాస్తవానికి 163 మంది కార్మికులు ఉన్నారని సెక్యూరిటీ గేటు వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు ధృవీకరిస్తున్నాయని వెల్లడించారు. గల్లంతైన 8 మంది కార్మికులకు సంబంధించి వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ వారిని మరణించిన వారి కిందనే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు. ఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని కోర్టుకు కె.బాబూరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో క్లారిటీ లేదని, విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని పిల్‌లో పేర్కొన్నారు. కాగా, సిగాచి పరిశ్రమ ఘటన తెలంగాణ రాష్ట్రం వారికే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికుల కుటుంబాలకు కన్నీటి కథలను మిగిల్చింది.






## నాలుగు రోజుల సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని ఏపీ సీఎం



**అమరావతి నివాస్ న్యూస్ జూలై 31**

అమరావతి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికిన సీఎస్ కె.విజయానంద్ , డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మంత్రులు అనగాని సత్యప్రసాద్ , వంగలపూడి అనిత గారు, ఎమ్మెల్యేలు, అధికారులు, పార్టీ నేతలు.

## కేటీఆర్ సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం న్యాయమూర్తికి కృతజ్ఞతలు కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

కేటీఆర్ హైదరాబాద్ తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు

కష్టకాలంలో మాకు అండగా నిలిచిన లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు. నేను అర్థం చేసుకున్నట్లుగా, 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మాకు మూడు నెలల సమయం ఉంది. పనిలోకి వెళదాం బాయ్స్! అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సత్యమేవ జయతే.. జై కేసీఆర్! జై తెలంగాణ! అని కేటీఆర్ నినదించారు.






## సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు మంత్రి నారా లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 31**

ఐదేళ్లలో రూ. 45 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ తో ఒప్పందాలు. సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈమెయిల్ పంపారు.. రేపు మాపో ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని ఈమెయిల్ పంపారు.ఈ -మెయిల్ పెట్టిన మురళి కృష్ణకు వైసిపి నేతలతో సంబంధాలు ఉన్నాయి.. పెట్టుబడులు రాకుండా వైసిపికి సంబంధం ఉన్న మురళి కృష్ణ ఈమెయిల్ పెట్టారు. టిసిఎస్ కు 99 పైసలకే భూమి కేటాయిస్తే.. వైసిపి నేతలు కోర్టుకెళ్లారు.. పెట్టుబడుల కోసం తమిళనాడులో డిఎంకె,ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి. ఏపీలో మాత్రం పెట్టుబడులు రాకుండా కంపెనీలకు వైసీపీ లేఖ రాస్తుంది.. ఇలా లేఖలు రాస్తే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు వస్తారు? వైసీపీ నేతలు ఇలా లేఖలు రాస్తే ఏపీ, తెలుగు వ్యక్తులు నష్టపోతారు.. జగన్ అభివృద్ధి చేయరు.. చేసే వాళ్లను అడ్డుకుంటున్నారు. జగన్ పాచికలు పారలేదు. త్వరలోనే పెద్ద ఎత్తున పెట్టుబడులు రానున్నాయి మంత్రి నారా లోకేష్


## తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ భూములపై ఆక్రమణలను తొలగించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31 ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నీటిపారుదల శాఖ, హైడ్రా, రెవెన్యూ, మరియు ఆర్/ఆర్ శాఖల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వందల కోట్ల రూపాయల విలువైన నీటిపారుదల భూములపై ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ భూములను కంచెలతో రక్షించి, వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. భూముల రక్షణలో ఎదురయ్యే చట్టపరమైన సమస్యలను పరిష్కరించడానికి



నీటిపారుదల శాఖ కోసం ప్రత్యేక జీపీని నియమించాలని అడ్వొకేట్ జనరల్‌ను కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అత్యంత విలువైన నీటిపారుదలశాఖ భూములు అడ్డదిడ్డంగా ఆక్రమణలకు గురిఅయ్యాయి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు మహబూబాబాద్ లో తీవ్ర చర్చకు తెరతీసింది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు ఆచరణలోకి వస్తాయా.? ఉత్తమకుమారుని ఉత్తిత్తి ప్రగల్భాలుగా మిగిలిపోతాయా వేచిచూడాలి

## రేపు కడప జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 31**

సీఎంచంద్రబాబు రేపు వైఎస్సార్ కడప(D) జమ్మలమడుగు (M) గూడెంచెరువులో పింఛన్లు పంపిణీ చేయనున్నారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమంలో గ్రామస్థులతో ముచ్చటిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి గండికోటకు చేరుకొని కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టనున్న గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ (SASCI) స్కీమ్ కింద దీనికి రూ.78 కోట్లు కేటాయించారు.

## కోట్ల రూపాయలు వసూలు చేసి ఉడాయించిన ఎమ్మెల్యే పీఏ.. కోర్టులో హాజరు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 31 తాను ఎలాంటి తప్పు చేయలేదు, తన మీద అనవసరంగా నిందలు వేస్తున్నారు అంటూ గతంలో బుకాయించిన మునుగోడు ఎమ్మెల్యే పీఏ దేవిరెడ్డి సతీష్ రెడ్డి అలియాస్ సదాశివ రెడ్డి కోట్ల రూపాయలు మోసపోయిన బాధితులు వేసిన కేసులో భాగంగా ఈరోజు కోర్టుకు హాజరైన నిందితుడు సతీష్ రెడ్డి ఎలాంటి తప్పు చేయకపోతే కోర్టు కేసులో ఎందుకు హాజరు అవుతున్నారు అనేది సదరు పీఏ చెప్పాలి



Daily Status
In The Court Of :Judicial Magistrate Of First Class-Special(Mobile) PCR Act, RangaReddy-Cum-IV Addl. Metropolitan Magistrate-Cum-IV Addl. Junior Civil Judge
CNR Number. :TSR[redacted]
Case Number. :STC.[redacted]
Smt. Kayithi Kalyani W/O. Gaddam Vijender Versus Smt Devireddy Pallavi W/O. Devireddy Sada Shiva Reddy
Date :11-07-2025

| | | |
|---|---|---|
| Presentee | : | |
| Business | : | Complainant absent, petition under section. 256 filed and allowed. Accused present, copies furnished. accused to furnish a personal bond of Rs. 10,000/- with 2 sureties by next date of hearing, call on 11-09-2025. |
| Next Purpose | : | NOTICE |
| Next Hearing Date | : | 11-09-2025 |

Judicial Magistrate of First Class-Special(Mobile) PCR Act, RangaReddy-cum-IV Addl. Metropolitan Magistrate-cum-IV Addl. Junior Civil Judge



# తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ఆవిష్కరణ

మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఫస్ట్ ఎడిషన్ పోస్టర్ విడుదల




నివాస్ న్యూస్ ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి తెలంగాణ ఫస్ట్ ఎడిషన్ స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా , మండల అధ్యక్షుడు పరమేష్ పట్టణ అధ్యక్షుడు శ్రీను తదితర మండల ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ప్రాశస్త్యపరిచారు.

## దేవస్థానం17వ వార్షికోత్సవం ప్రోగ్రాంకు హాజరైన నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి,అన్నం రాజు శ్రీనివాస్, గుడి కమిటీ సభ్యులు...,



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 31 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ 17వ వార్డు సత్యనారాయణ కాలనీ సాయిబాబా గుడి మరియు శ్రీ పోచమ్మ దేవస్థానం, శ్రీ భవాని శంకరా స్వామి దేవస్థానం, శ్రీ రమ రహిత సత్యనారాయణ స్వామి, 17వ వార్షికోత్సవం ప్రోగ్రాంకు హాజరైన నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి , అన్నం రాజు శ్రీనివాస్, గుడి కమిటీ సభ్యులు, కాలనీ వాళ్ళ పాల్గొన్నారు...

## లంబాడీలు ఆత్మ గౌరవం కోసం కాంగ్రెస్ భవన్ ముట్ట డించడం నేరమా ? అరెస్టు చేస్తారా...



**హనుమకొండ జిల్లా జులై, 31 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**
తెలంగాణ రాష్ట్రం లో 40వేలమంది గల లంబాడీల కు మంత్రి పదవి జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవులు రాక పోవడం బాధాకరం లంబాడీలు నెహ్రూ ఇందిరా గాంధీ కాలం నుండి కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకున్నారు పార్టీకే ఓటువేసి ఇది తమ పార్టీ గా మొదటి నుండి భావిస్తారు కాంగ్రెస్ కూడా అధికారం లో ఉన్నప్పుడు ఎప్పుడు లంబాడీలను విస్మరించలేదు అగౌరవ పరచలేదు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కాగానే లంబాడిలకు.సరియైన గౌరవం గుర్తింపు లేకుండా పోయింది కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తుంది అని పదే పదే కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి చెప్పడం విచారకరం .రాష్ట్రం లో లంబాడీల జనాభా ఎంత రెడ్ల జనాభా ఎంత రెడ్లకు అన్ని మంత్రి పదవులు ఎలావస్తాయి లంబాడిలకు ఎందుకు రావు కాంగ్రెస్ పార్టీ అధికారం లోనికి రావడానికి ఓట్లు మావి మంత్రి పదవులు మీవా ఇదెక్కడి న్యాయం రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయామ్ లో మా ఆత్మ గౌరవం దెబ్బతింటోంది అందుకే ఆత్మ గౌరవం కోసం గాంధీ భవన్ ముట్ట డి కార్యక్రమం చేపడితే నేరమా లంబాడీలను అరెస్టు చేయడం బాధాకరం తెలంగాణ రాష్ట్రం లో రెడ్ల జనాభా ఎంత వారికి ఇచ్చినమంత్రి పదవులను నామినేటెడ్ పదవులను తొలగించి లంబాడిలకు మంత్రి పదవి కేటాయించాలి లేని యెడల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని లంబాడీలు వ్యతిరేకించడం నిజం చేతులు కాలినంక ఆకులు పట్టుకునే పద్ధతిని రేవంత్ రెడ్డి వీడాలి సామాజిక న్యాయం జరగాలి అని లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దరావత్ దేవా నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా.....

# తెలంగాణ హైకోర్టు కొత్త జడ్జిల ప్రమాణ స్వీకారం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 31**
కొత్త జడ్జిలతో ప్రమాణ స్వీకారం చేయించిన తెలంగాణ చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ హైకోర్టు జడ్జిలుగా ప్రమాణ స్వీకారం చేసిన గాడి ప్రవీణ్ కుమార్, వాకిటి రామకృష్ణా రెడ్డి, చలపతి రావు, గౌస్ మీరా మొహిద్దీన్..

# ప్రభుత్వానికి కాళేశ్వరం నివేదిక



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 31లై**
కాళేశ్వరం ఆయకట్టుకు సంబంధించి విచారణ నివేదికను జస్టిస్ పీసీ ఘోష్, కమిషన్ నివేదికను సమర్పించింది, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ కు నివేదిక అందజేసింది, 2024 మార్చి 14న కమిషన్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది, ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల, ఆనకట్టలకు సంబంధించి విచారించింది, 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది, కమిషన్ నివేదిక తో రాహుల్ బొజ్జా సచివాల యానికి బయలుదేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుకు నివేదిక సమర్పించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై రేవంత్ సర్కారు 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ ను ఏర్పాటు చేసింది. విచారణలోని అంశాలని క్రోడీకరించి తుది నివేదికను తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నివేదిక అందుకున్న అనంతరం ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా మీడియాతో మాట్లాడారు. కమిషన్ నుంచి నివేదిక తీసుకున్నామని ఈ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావుకు అందజేస్తా మని తెలిపారు. పీసీ ఘోష్ కమిషన్ విచారణ నివేదికను ప్రభుత్వానికి సమర్పించ డంతో నివేదికలో ఏము న్నదనేది దానిపై ప్రభుత్వ, రాజకీయ అధికార వర్గాల్లో ఉ త్కంఠ నెలకొన్నది. కమిషన్ విచారణలో కాళేశ్వరం బ్యారేజీలలో లోపాలకు కారకులుగా ఎవరెవర్ని పేర్కొనబోతోంది అనేది సర్వత్రా చర్చనీ యాంశంగా మారింది. ప్రాజెక్టు నిర్మాణం కేబినెట్ నిర్ణయాల మేరకు జరిగిందా లేదా? అనే విషయంపై కూడా కమిషన్ దృష్టి సారించి గత కేబినెట్ మీటింగ్ మినిట్స్‌ను పరిశీలించింది. అయితే విచారణ సందర్భంగా మెజార్టీ అధికారులు గత ప్రభుత్వ పెద్దల సూచనల మేరకే మార్పులు, నిర్ణయాలు జరిగాయని కమిషన్‌కు వెల్లడించినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో కమిషన్ ఏయే అంశాలను కీలకంగా తీసుకుందని ఆసక్తికరంగా మారింది.

# హరీష్ రావుగురుకుల విద్యార్థుల గోస కనిపించడం లేదా రేవంత్

మీనాక్షి. విద్యార్థుల పాదయాత్రపై దృష్టిపెట్టండి హరీశ్‌రావు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జులై 31**
పరిపాలనను గాలికి వదిలేసి నిత్యం రాజకీయాలుచేసే రేవంత్‌రెడ్డి, కాంగ్రెసకు గురుకుల విద్యార్థుల గోస కనిపించకపోవడం అమానవీయమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. స్థానిక ఎన్నికల రాజకీయం కాదు.. రాష్ట్రంలో దిగజారుతున్న గురుకుల వ్యవస్థను సీఎం కాపాడాలని బుధవారం 'ఎక్స్' వేదికగా ఆయన డిమాండ్ చేశారు. ప్రశ్నించిన వారిపై, ప్రతిపక్షాలపై జులుం ప్రదర్శించే రేవంత్.. తమ సమస్యలు పరిష్కరించాలంటూ పాదయాత్ర చేస్తున్న అలంపూర్ గురుకుల విద్యార్థులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. చదువుకునే పిల్లలు పట్టెడన్నం, తాగునీళ్ల కోసం పాదయాత్రలు చేసే దుస్థితి కల్పించారని, ఇది మీ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసం మరోసారి పాదయాత్ర డ్రామాలు మొదలుపెడుతున్న కాంగ్రెస్.. గురుకుల విద్యార్థుల పాదయాత్రలపై ముందుగా దృష్టిసారించాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు సూచించారు. తరగతి గదుల్లో ఉండాల్సిన భావిభారత పౌరులను నడిరోడ్డు ఎక్కించిన చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ముందు దీనికి పరిష్కారం చూపాలని ఆమెను కోరారు. పోలీసుల ను పెట్టి, బలవంతంగా డీసీఎంలలో విద్యార్థులను తరలించిన నీచమైన చరిత్ర ఈ ఇందిరమ్మ రాజ్యానిదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా నుంచి పాదయాత్రగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు ఇవ్వాలనుకున్న విద్యార్థులకు తక్షణం పరిష్కారం చూపించాలన్నారు. రేవంత్ ఇప్పటికైనా కళ్లు తెరవాలని, రోజురోజుకీ పతనమవుతున్న గురుకుల వ్యవస్థను గాడిన పెట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# 17వ వార్షికోత్సవానికి పూజలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 31 నివాస్ న్యూస్ ప్రతినిధి:- శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి శిరిడి సాయిబాబా దేవస్థానం 17వ వార్షికోత్సవానికి పూజలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి ,అన్నం రాజు సురేష్, నాగారం మున్సిపల్టీ టీజెస్ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి,

సత్యం సాగర్, బోర్వెల్ శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జి.సాయిలు, ఏం శ్రీనివాస్ రెడ్డి భద్రు నాయక్, వెంకటేష్, సాయికుమార్ గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా కీసర మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు....






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 31 నివాస్ న్యూస్ ప్రతినిధి:- పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి, కీసర మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చట్టంపై పూర్తి అవగాహన ఉండాలి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (అట్రాసిటీ యాక్ట్) గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను కులం పేరుతో దూషించడం, వేధించడం, దాడి చేయడం వంటివి ఈ చట్టం ప్రకారం నేరాలుగా పరిగణించబడతాయని తెలిపారు. సామాజిక వివక్ష, ఆర్థిక దోపిడీ, భౌతిక దాడులను నిరోధించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి

కొన్ని గ్రామాల్లో రేషన్ కార్డు సమస్యలు, ముఖ్యంగా రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం, పిల్లల పేర్లు చేర్చడంలో ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని వెంకయ్య అన్నారు. మీ-సేవాలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజలు తమకు ఫిర్యాదు చేశారని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి

స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ... పౌర హక్కుల పరిరక్షణ కోసం తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గురుకుల కళాశాలలు, పాఠశాలలను ఏర్పాటు చేసిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వము మహిళల అభ్యున్నతి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, మహిళలందరు ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు.





మేడ్చల్ మల్కాజ్గిరి జులై,31 నివాస్ న్యూస్ ప్రతినిధి:- గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీ హబ్ (ఉమెన్ ఇంట్రెప్రెనేర్స్ హబ్, మినిస్ట్రీ అఫ్ ఐట్ ఈ-సీ, గౌట్. అఫ్ తెలంగాణ) డీ ఆర్ డి ఏ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్ జీ జి మహిళలు, మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ ఎం ఎస్ ఎం ఈ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం సహాయక మహిళలకు అధిక మొత్తం రుణాలను 35 శాతం సబ్సిడీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు పర్చుస్తుందని, మహిళలు అనేక రకాల వ్యాపారాలు చేస్తున్నారని, వ్యాపారంలో లాభాలను ఆర్జించడం సంతోషం కరమని తెలిపారు. మహిళలకు వ్యాపారంలో మార్కెటింగ్ చేయుటకు, రుణాల పొందుటలో ఎమైనా సమస్యలు వస్తే తమ దృష్టి తీసుకురావాలని ఆమె తెలిపారు. ఈ ప్రోగ్రాం లో ఎంపికైన మహిళ వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్, మార్కెటింగ్ పై అవగాహన అందిస్తారు. నేటి ఆధునిక, సాంకేతి యుగంలో మహిళలు అన్నిరంగాల్లో రాణించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు/ సూక్ష్మ,చిన్న, మధ్యతరగతి ( ఎం ఎస్ ఎం ఈ) వ్యాపారస్తులకు సబ్సిడీ పై ఆర్థిక సహాయం అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని వ్యక్తిగతంగా తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ సంరర్భంగా వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని మహిళా వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుందని అన్నారు. అనంతరం ఈ ప్రాథమిక శిక్షణలో, ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి సభ్యుల వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఓ సాంబశివరావు, పీడీ మెప్మ విజయ లక్ష్మీ, వీ హాబ్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సాయిరామ్, జిల్లా స్వయం సహాక సంఘాల అధ్యక్షులు అజయ లక్ష్మి, డిఆర్పి డిఎస్. అమర్‌సింగ్ , జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర అధికారులుతదితరులు, వీహబ్ సభ్యులు పాల్గొన్‌ఉమెన్స్

# బీఈడీ మూల్యాంకనంలో నిబంధనలకు పాత

గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి బీఈడీ, డిగ్రీ మూల్యాంకనాన్ని ఒకే అధ్యాపకుడితో చేయిస్తూ నాగార్జున యూనివర్సిటీ మరోసారి నిబంధనలకు పాతరేసింది. నిబంధనలకు విరుద్ధంగా చీఫ్‌ల నియామకంలో ఏఎన్‌యు బీఈడీ రెండో సెమిస్టర్ మూల్యాంకనం పక్కదారి పట్టింది. 2007 నుండి బాపట్లలోని ఒక డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న 022101008 వర్సిటీ కోడ్‌లో ఒక అధ్యాపకుడితో డిగ్రీ పరీక్ష పేపర్‌ను మూల్యాంకనం చేయిస్తున్నారు. 2016 నుంచి నరసరావుపేటలోని ఒక బీఈడీ కళాశాలలో పనిచేస్తున్నట్లు ఏఎన్‌యు అప్రూవల్ చేసి వారితో బిఈడి మూల్యాంకనం చేస్తున్నారు. 60 ఏళ్లు దాటిన ఇతనినీ నిబంధనలకు విరుద్ధంగా చీఫ్‌గా నియమిస్తున్నారనే విమర్శలున్నాయి. నిబంధనల ప్రకారం 60 ఏళ్లు దాటిన వారిని చీఫ్‌గా నియమించకూడదు. ఈ విధంగా గతంలో తొలగించిన వర్సిటీ ఈసారి మాత్రం పేపర్ 2లో నరసరావుపేటలోని ఒక లెక్చరర్‌ని పేపర్ 3లో 61 ఏళ్లు దాటిన తెనాలి డివిజన్లోని ఒక లెక్చరర్‌ను చీఫ్‌గా నియమించినట్లు సమాచారం.

# భద్రాచలం రోడ్ నుండి ఢిల్లీకి రైలు




**డిల్లీ హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 31**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచింది. రెండేళ్లకు ఒకసారి జరిగే వన దేవతల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. సుమారు కోటికి మందికి పైగా భక్తులు.. తల్లులను దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈక్రమంలో తాజాగా పార్లమెంటు సమావేశంలో మేడారం జాతర గురించి కీలక అంశం చర్చకు వచ్చింది. మేడారానికి రైలు మార్గం మరోసారి తెర మీదకు వచ్చింది. ఆ వివరాలు.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.. మేడారానికి రైలు మార్గం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు.. గత 15 ఏళ్ల నుంచి సాగుతుంది. భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి తాడ్వాయి(మేడారం) మీదుగా రాఘవపురం వరకు కొత్త రైల్వే లైను వేయాలని ఈటల రాజేందర్ కోరారు. బుధవారం నాడు పార్లమెంట్‌లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. అలానే మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.మేడారానికి రైల్వే లైను ప్రతిపాదన గత 15 ఏళ్లుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి అనుమతిస్తే.. వరంగల్‌లో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధితో పాటుగా సింగరేణి నుంచి బొగ్గు, ఇతర అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం సులభం అవుతుంది. దీనితో పాటుగా వరంగల్, కాజీపేట రైలు మార్గాలు సైతం మణుగూరుకు కలిసే అవకాశం ఉంది. పైగా ఈ రైల్వే లైను ప్రతిపాదన ఆమోదం పొందితే మణుగూరు నుంచి తాడ్వాయి వరకు ఇకో టూరిజం అభివృద్ధికి బాటలు పరిచినట్లు అవుతుంది ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తులకు సమయం, ఖర్చులు తగ్గుతాయి. ఖమ్మం, కొత్తగూడెం, విజయవాడ నుంచి జాతరకు వచ్చే భక్తులు వరంగల్ నుంచి కాకుండా.. డైరెక్ట్‌గా మణుగూరు నుంచి మేడారం వెళ్లే అవకాశం లభిస్తుంది. ఈ రైల్వే లైను కోసం కేంద్రం సర్వే జరపగా మూడు మార్గాలను ప్రతిపాదించారు. దీనిలో ఏదో ఒకదానికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. ఈ రైల్వే లైన్‌కున్న ప్రధాన అడ్డంకి ఏదంటే.. అటవీ శాఖ నుంచి భూములు సేకరించడమే అంటున్నారు అధికారులు.

# ఇసుక తలలింపుపై అగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మాగనూర్ మండలంలో. పెద్దవాగు బ్రిడ్జి పక్కనుండి ఇసుక తరలించరాదని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రాఘవ కన్స్ట్రక్షన్ సిబ్బందితో గురువారం సాయంత్రం వాగ్వివాదం పెట్టుకుని వాహనాలను బయటకు పంపించారు. కొడంగల్ నారాయణపేట, మక్తల్ ఎత్తిపోతల పథకానికి కావలసిన పైపులు తయారు చేయడానికి కంపెనీ వాళ్ళు మాగనూరు వాగు జాతీయ రహదారిపై ఇటీవల నిర్మించిన బ్రిడ్జి పక్క నుంచి ఇసుకను కంపెనీ వారు ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా తరలించడాన్ని మాగనూరు గ్రామస్తులు రైతులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇసుకను బ్రిడ్జి పక్కనుండి తరలించడానికి వీలు లేదన్నారు.వాగు పరిసరాలపంటలు పక్కన రైతులు బోర్ల ఆధారితం తో రెండు పంటలు వరి పైన సాగు చేస్తారని, భూగర్భ నీటి మట్టం తగ్గిపోయి ఎద్దడి ఏర్పడుతుందని, వ్యవసాయానికి సాగు నీరు, తాగునీటికి ఇబ్బంది కలుగుతుందని పంటలు చేతికొచ్చే సమయంలో ఎండిపోయి పొలాలు బీడు భూములుగా మారుతాయన్నారు. రాఘవ కన్స్ట్రక్షన్ కి పైపుల తయారీకి ఇసుక అవసరమైతే మాగనూరు పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం ర్యాంపులు ఏర్పాటు చేశారని ఆ ప్రాంతాల నుంచి ఇసుకను పైపుల కంపెనీకి తరలి చాలన్నారు. జాతీయ రహదారి వంతెన పక్క నుండి ఇసుకను తరలించడం వల్ల రాబోవు కాలంలో బ్రిడ్జికి ముప్పు ఏర్పడుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడి నుండి ఇసుకను తరలించడానికి వీలులేదని ఇసుక జేసీబీలను టిప్పర్లను బయటకు పంపించారు. ఈ కార్యక్రమంలో మాగనూర్ కేంద్రంలోని అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం!




**డిల్లీ హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 31**

2025–26 నుండి 2028–29 వరకు రూ.2000 కోట్లతో 'జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు సహాయం'కి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది ఈ పథకం ద్వారా సహకార రంగ అభివృద్ధికి పెద్ద తోడ్పాటు అందించనుంది.

# భారత రైల్వే విస్తరణకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్!




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

574 కిలోమీటర్ల మేర నెట్‌వర్క్‌ను పెంచుతూ, 6 రాష్ట్రాల్లోని 13 జిల్లాలను కవర్ చేసే 4 మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది రాష్ట్రాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, జార?ండ్.

# కానుకుర్తి గ్రామంలో కొడంగల్ నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూనిర్వాసితులతో సమావేశం.

## తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం.



**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

.కేవలం కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే పాలమూరు రంగారెడ్డిలో భాగంగా కరివేన ప్యాకేజీని రద్దు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా కొడంగల్ లిఫ్ ఇరిగేషన్ ప్రాజెక్టును చేపడుతున్నది. దాంతో కొడంగల్, నారాయణపేటలో 1.8 లక్షల ఎకరాల ఆయకట్టు నుంచి లక్ష ఎకరాలకు తగ్గుతున్నది

కొడంగల్ లిఫ్ ఇరిగేషన్ ప్రాజెక్టును రూ 2900 కోట్లతో నిర్మిస్తామని జీవో జారీ చేసిన ప్రభుత్వం, ఒక స్ప్వాన్ మట్టి కూడా తీయకుండానే, పనులు మొదలుకాకుండానే ప్రాజెక్టు వ్యయం రూ 4500 కోట్లకు పెంచింది.

అంచనా వ్యయం రూ 1500 ఎందుకు పెరిగింది ? ఎవరి కోసం పెరిగింది ?

ఆ పెరిగిన రూ 1500 కోట్లు పెద్ద వాళ్ల చేతికి వెళ్తున్నాయి

తట్ట మట్టి తీయకున్నా ఇద్దరు కాంట్రాక్టర్లకు ముందే రూ 600 కోట్ల చొప్పున అడ్వాన్స్ ఇచ్చారు. అడ్వాన్స్ ఇచ్చి ఏడాదిన్నర పూర్తయినా ఇంకా పనులు మొదలుకాలేదు.

95 శాతం ప్రాజెక్టు పనులు పూర్తయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును రేవంత్ రెడ్డి పూర్తిగా పక్కనపెట్టాడు. పాలమూరు బిడ్డ అని చెప్పే సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును విస్మరిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్ యే గుర్తుకొస్తారన్న ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనులు పక్కనబెట్టారు.

నిజంగా సీఎం పాలమూరు బిడ్డనే అయితే తక్షణమే పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పూర్తి చేయాలి

మరిన్ని ప్రాంతాలకు నీళ్లిందించే విధంగా కొడంగల్ ప్రాజెక్టును రూపకల్పన చేయాలి. భూనిర్వాసితులతో ప్రభుత్వం చర్చలు జరపాలి. భూమి విలువ ఎక్కువగా ఉన్నందున ఎకరానికి రూ 35 %–% 40 లక్షలు పరిహారం చెల్లించాలి. రామలింగం గౌని శ్రీనివాస్ బాల కృష్ణారెడ్డి సోమన్న వెంకట్ రెడ్డి పొన్నయ్య ఆనంద్ బాలరాజ్ కొడంగల్ నారాయణపేట మక్తల్ ఎత్తిపోతల పథకం బాధితులు ఉన్నారు

# భారతీయ మహిళలో యూనిక్ బ్లడ్ గ్రూప్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

ప్రపంచంలో ఎవరికీ లేని బ్లడ్ గ్రూప్ ఓ కర్ణాటక మహిళలో (38) బయటపడింది. 0ం బ్లడ్ ఉన్న మహిళ 2024FEB లో హార్ట్ సర్జరీ కోసం ఆస్పత్రిలో చేరారు. చికిత్స సమయంలో ఆమె రక్తం ఇతరుల రక్తంతో మ్యాచ్ కాలేదు. ఆమె రక్తాన్ని యూ.కే ల్యాబ్కు పంపగా యూనిక్ యాంటిజెన్ ఉన్నట్లు తేలింది. దీనికి సి ఆర్ ఐ బి (క్రోమర్ ఇండియా బెంగళూరు) అనే పేరు పెట్టారు. ఈ బ్లడ్ ఉన్నవారికి ఇతరుల రక్తం పనిచేయదు. వాళ్ల బ్లడ్నే ముందస్తుగా స్టోర్ చేయాలి..!!

# హట్కర్ అక్షిత భూక్య అభిలాష్ ఎంగేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జర్నలిస్ట్...





హనుమకొండ జిల్లా జూలై 31 నివాస్ న్యూస్ ప్రతినిధి:– హనుమకొండ జిల్లా శ్యామల ఫంక్షన్ హాల్ లో ఈరోజు హట్కర్ రజిత రాజన్న కుమార్తె అక్షిత మరియు భూక్య సరూప శంకర్ నాయక్ కుమారుడు భూక్య అభిలాష్ ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న ముఖ్య నాయకులు బంధుమిత్రులు పాల్గొని అక్షిత అభిలాష కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకుడు లావుడియా పల్లవి రాజు నాయక్ లావుడియా తారాబాయి జ్యోతి బాలు నాయక్ శారద రాము నాయక్ చాందీ దాసు నాయక్ సరోజన విజయ రఘురాం లావుడియా వనిత గోవర్ధన్ విజయ హేమ నాయక్ శ్రీ విద్యా శ్రీకాంత్ పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ సెహ్వాగ్ సరిత గణపతి పృధ్వి సురేష్ సునీత సునీల్ కల్పన గోపాల్ నాయక్ కవిత జైపాల్ కుమారి రాజు నాయక్ సుజాత ఉదయ్ సింగ్ సంధ్య సందీప్ సరిత జల్ సింగ్ మమత సంతోష్ అజ్మీర ఆనంద రవి నాయక్ హాట్కర్ రజిత రాజన్న హట్కర్ శిరీష తిరుపతి బానోతు స్వామిలాల్ రాజక్క సామెల్ సీతారాం జీవిత మాలోత్ సునీత హనుమంతు వేణు కిరణ్ కోర్ర భారతి ధరమ్ సింగ్ అఖిల రాహుల్ జవహర్ లాల్ రాజు నాయక్ రామ్ చందర్ నాయక్ రామ్ లాల్ జవహర్లాల్ భాస్కర్ వెంకట్ శ్రావణ్ కుమార్ అజ్మీర వసంత చీమన్ నాయక్ రాజేష్ వెంకటేష్ అనిల్ పృధ్వి సురేష్ అభి నాయక్ మొదలైన వారు పాల్గొని అక్షిత అభిలాష్ కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది

# పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపడంలో విజయవంతమైన మంత్రి లోకేష్

## ఆంధ్రప్రదేశ్ అనుకూలతలను తెలియజేయడంలో సఫలం

## సింగపూర్ టూర్ సక్సెస్ తో స్వదేశానికి బయలుదేరిన యువనేత

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 31**

సింగపూర్ రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. నాలుగురోజుల పర్యటన ముగించుకొని గురువారం ఉదయం స్వరాష్ట్రానికి బయలుదేరిన మంత్రి లోకేష్ కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలకు ఎదురైన చేదు అనుభవాన్ని చెరిపేసి వారిలో నమ్మకాన్ని నింపేందుకు మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నం సఫలీకృతమైంది. కనీవినీ ఎరుగనిరీతిలో సింగపూర్ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల నుంచి లభించిన స్పందన ఎపి బ్రాండ్ ఇమేజ్ ను ఇనుమడింపజేసింది. నాలుగురోజుల పర్యటనలో సిఎంతో కొన్ని, విడిగా మరికొన్ని కార్యక్రమాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో వన్ టు వన్ చర్చలు 19, జి టు జి (గవర్నమెంటు టు గవర్నమెంట్) సమావేశాలు 6, 4 రౌండ్ టేబుల్ సమావేశాలు, 4సైట్ విజిట్లు, రోడ్ షో/డయాస్పోరా ఈవెంట్స్ 2 కలిపి మొత్తం 35 కార్యక్రమాలకు లోకేష్ హాజరయ్యారు.

ముఖ్యమంత్రి నేతృత్వంలో సింగపూర్ వెళ్లిన బృందానికి సామాన్య తెలుగు ప్రవాసభారతీయుడి మొదలు... ఆ దేశ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ రత్నం వరకు అపూర్వ స్వాగతం లభించింది. ఈనెల 27వతేదీన తొలిరోజు ఎపిఎన్ఆర్ టి ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్ చేసిన ప్రసంగం సింగపూర్ ఎన్ఆర్ఐలలో స్ఫూర్తినింపింది. ఎపి బ్రాండ్ ను ప్రమోట్ చేయడంలో ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేష్ ఇచ్చిన పిలుపు వారిలో చైతన్యాన్ని రగిల్చింది. 4రోజుల పర్యటనలో ఎయిర్ బస్, ఎవర్ వోల్ట్, గూగుల్ క్లౌడ్, మైక్రో సాఫ్ట్, మురాటా



ఇంజనీరింగ్, కెరియర్, ఇన్ఫినియన్, ఐవిపి సెమి, క్యాపిటా ల్యాండ్, ఎబీమ్ కన్సల్టింగ్, డిటిడిఎస్ వంటి గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేష్ ఫలవంతమైన చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల స్థాపను నెలకొన్న అనుకూలతలు, అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలు, అమలు చేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను వివరిస్తూ మంత్రి జరిపిన చర్చలు పారిశ్రామికవేత్తలను ఆలోచింపజేశాయి. ఎపిలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను లోకేష్ ద్వారా ఆసక్తిగా తెలుసుకున్న పారిశ్రామికవేత్తలు తమ సంస్థల ఉన్నతస్థాయి బృందాలతో చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని మాట ఇచ్చారు. ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక అనుమతుల నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించే వరకు ఆయా సంస్థల పూర్తి బాధ్యత తమదేనంటూ రెండోరోజు ఎపి-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి ఇచ్చిన భరోసా పరిశ్రమదారులను ఆకర్షించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమెరికా, దావోస్ పర్యటనల తర్వాత సింగపూర్ లో మంత్రి లోకేష్ చేసిన పెట్టుబడుల యాత్ర విజయవంతమై పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపింది.

# ఏపీలో ఎమర్జెన్సీ వాతావరణం !

## లా అండ్ ఆర్డర్ పూర్తిగా కూలిపోయింది : మాజీ సీఎం జగన్

**అమరావతి ప్రతినిధి నివాస్ న్యూస్, జూలై 31:**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎమర్జెన్సీ వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో న్యాయం, శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికార పార్టీ అనుచరులు, నేతల కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు.

"విమర్శలకు ప్రతివిమర్శలు రాజకీయాల్లో సాధారణమే. కానీ రాజకీయ విభేదాల పేరుతో ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేయడమేమిటి? ప్రాణాలు తీశారంటే ఏమనాలి?" అని జగన్ ప్రశ్నించారు. పశ్చిమ గోదావరిలో జరిగిన ఘటనల్ని ఉదహరించుతూ, "ఆ రోజు మా నేత ప్రసన్న ఇంట్లో ఉండి ఉంటే బహుశా ఆయనను చంపేసేవారేమో!" అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రముఖ మహిళా నేత రోజాపై సోషల్ మీడియాలో చేసిన వ్యక్తిగత దూషణలను తీవ్రంగా ఖండించిన జగన్, "ఒక మహిళపై ఇంత దారుణంగా మాట్లాడతారా? ముఖ్యమంత్ర స్పందించకపోవడం బాధాకరం" అన్నారు.

అలాగే వైఎస్ఆర్‌సీపీ నేతలపై జరుగుతున్న దాడులను గుర్తు చేస్తూ, "ఇదే తరహాలో మేమూ ప్రతీకార దాడులు చేస్తే




ఎలా ఉంటుంది?" అని అధికార పక్షాన్ని నిలదీశారు. మాజీ మంత్రి పేర్నినాని 64 రోజులుగా జైలులో ఉన్నారన్న జగన్, మాజీ మంత్రి కాకాణిపై కూడా 14 కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

ఈ సందర్భంగా జగన్ స్పష్టం చేశారు "రాజకీయాలు ప్రజాసేవ కోసం ఉండాలి, ప్రత్యర్థులను మోసం చేయడానికి కాదు. అధికారంలో ఉన్నవారు ప్రజలకు న్యాయం చేయాలి, ప్రతీకారం కాదు."

# జూబ్లీహిల్స్తో పాటు ఆ 5 నియోజకవర్గాలకు బైపోల్ వస్తుందా?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై నేడు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో గ్రేటర్, రంగారెడ్డి పరిధిలోని 5 నియోజకవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. దానం (ఖైరతాబాద్), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), గూడెం మహిపాల్ (పటాన్చెరు), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), యాదయ్య (చేవెళ్ల) BRS నుంచి INC లో చేరారు. నేడు తీర్పుతో జూబ్లీహిల్స్తో పాటే ఈ నియోజకవర్గాలకు ఉప ఎన్నిక వస్తుందా..? అని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# తెలంగాణలో కొత్త మద్యం పాలసీ!

**దరఖాస్తు రుసుం ప్రస్తుతం ఉన్న 2 లక్షల నుంచి 3 లక్షలకు పెంపు**
**గడువును రెండేళ్ల నుంచి మూడేళ్లకు పెంచే చాన్స్!**
**'స్థానిక' ఎన్నికల కంటే ముందే దుకాణాల కేటాయింపు**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని తీసుకరావడానికి రంగం సిద్ధం చేసింది..! స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియను పూర్తి పూర్తిచేసే దిశలో వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ సారి మద్యం వ్యాపార నిబంధనల్లో కూడా కొన్ని కీలక మార్పులు రానున్నాయి. మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుమును ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం రెండేళ్ల గడువుతో లైసెన్సులు ఇస్తుండగా.. పెంచిన రుసుంకు అనుగుణంగా మూడేళ్ల గడువు ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలిసింది. సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంతోపాటు మంగళవారం కూడా ప్రభుత్వం దీనిపై చర్చించినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 వరకు వైన్ షాపు(ఏ4)లున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 690 మద్యం దుకాణాలున్నాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించి.. పోటీ నేపథ్యంలో లాటరీ పద్ధతిన కేటాయిస్తారు. 2023-25 లైసెన్స్ కాలానికి ఆ ఏడాది డిసెంబరు ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. కానీ.. గత ప్రభుత్వం అప్పట్లో మద్యం దుకాణాల కోసం ఆగస్టు 4వ తేదీ నుంచి 18 వరకు దరఖాస్తులను స్వీకరించి.. ఆగస్టు 21న లాటరీ డ్రా నిర్వహించింది. కొత్త పాలసీలో మొత్తం 2,620 మద్యం దుకాణాలను వ్యాపారులకు కేటాయించింది. వీటిలో గౌడ్, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కల్పించింది. ఆ దుకాణాల గడువు ఈ ఏడాది నవంబరు 30తో ముగియనుంది. అయితే.. సెప్టెంబరులోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు ఉంటాయనే ప్రచారంతో ఈ సారి ఆ ఎన్నికల కంటే ముందే.. దుకాణాల కేటాయింపు ప్రక్రియను పూర్తిచేయాలని ఎక్సైజ్‌శాఖ యోచిస్తోంది. అంటే.. ఆగస్టులోనే దరఖాస్తుల స్వీకరణను పూర్తిచేసి.. లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించడానికి ఎక్సైజ్‌శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల గడువు పెరిగితే.. లిక్కర్ దుకాణాల కేటాయింపులో మార్పులు ఉండొచ్చు.

దరఖాస్తులతోనే 3,500కోట్ల ఆదాయం?

దరఖాస్తుల విక్రయాల ద్వారానే భారీగా ఆదాయాన్ని రాబట్టుకోవాలని ఎక్సైజ్‌శాఖ భావిస్తోంది. 2023-25 లైసెన్స్ కాలానికి కేవలం దరఖాస్తుల విక్రయం ద్వారానే రూ.2,460 కోట్ల ఆదాయం సమకూరింది. ఈసారి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని రూ.3,500 కోట్ల మేర ఆదాయం వస్తుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సారి దరఖాస్తు రుసుమును రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో.. ఒకేసారి అదనపు ఆదాయం వస్తుందని భావిస్తున్నారు. 2019లో చివరిసారిగా దరఖాస్తు రుసుమును పెంచారు. 2015లో రూ.50 వేలు.. 2017లో రూ.లక్షగా ఉన్న రుసుము.. 2019లో రూ.2 లక్షలకు పెరిగింది. 2023లో దీన్నే కొనసాగించగా.. ఆరేళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ దరఖాస్తు ఫీజు పెరగనుంది. ఈ పెంపు వల్ల మద్యం వ్యాపారులు నష్టపోకుండా.. లైసెన్సు గడువును పెంచాలని నిర్ణయించింది. అంటే.. గతంలో రూ.2లక్షల ఫీజుతో రెండేళ్ల గడువు ఉండగా.. ఇప్పుడు రూ.3లక్షల ఫీజుకు మూడేళ్ల గడువు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం.

దుకాణాల సంఖ్య పెరుగుతుందా?

సాధారణంగా జనాభా ప్రాతిపదికన మద్యం దుకాణాల సంఖ్యను నిర్ణయిస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే రాష్ట్ర వ్యాప్తంగా 2,620 దుకాణాలను కేటాయించారు. జనాభా పెరుగుదలతో దుకాణాల సంఖ్యను పెంచుకోవచ్చు. అయితే.. నిన్నమొన్నటి వరకు ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలు జీహెచ్ఎంసీ లేదా.. సమీప మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో దుకాణాల సంఖ్యను పెంచవచ్చా? అనే విషయాన్ని ఎక్సైజ్ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎక్కడ మద్యం దుకాణాన్ని కేటాయిస్తే.. అక్కడే నడుపుకోవాలనే నిబంధన ప్రస్తుతం ఉండగా.. తాజాగా ఆ నిబంధనను సడలించి, ఆ ప్రాంతంలో ఎక్కడికైనా మార్చుకునే వెసులుబాటు కల్పించే అంశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# అమెరికాలో భారతీయుల రియల్ ఎస్టేట్ పెట్టుబడులకూ గండం !



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

భారతీయులు ఏ దేశంలో ఉన్నా తమ సంపాదనలో పెట్టుబడిగా పెట్టాలనుకుంటే ఎక్కువగా రియల్ ఎస్టేట్‌లోనే పెడతారు. అమెరికాకు ఉద్యోగం కోసం వెళ్లిన వాళు ఎక్కువగా ఇళ్ల కొనుగోళ్లు చేపట్టారు. అయితే ఇప్పుడు ఆ ఇళ్లే సమస్యలుగా మారుతున్నాయి. రిటర్న్ లేకపోగా దేశం నుంచి వెనక్కి వెళ్లిపోవాలన్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. హెచ్ వన్ బీ వీసా మీద ఉద్యోగం చేస్తున్న వారు ఒకటికి రెండు ఇళ్లు కొనుగోలు చేశారు. ఒకటి ఉండటానికి మరకొటి రెంట్ కు ఇవ్వడానికి అన్నట్లుగా తమకు వచ్చే ఆదాయాలను వెచ్చించారు. అయితే అమెరికాలో అయినా ఇల్లు కొనాలంటే ఈఎంఐల మీద ఆధారపడాల్సిందే. వచ్చే అద్దె డబ్బులతో ఈఎంఐలు కట్టవచ్చని అనుకున్నారు. ఇప్పుడు అమెరికాలో పరిస్థితి మారిపోయింది. చాలా ఇళ్లు ఖాళీగా ఉంటున్నాయి. సాఫ్ట్ వేర్ రంగం అనిశ్చితితో .. రుణభారం తగ్గించుకుందామని కొన్న ఇళ్లను అమ్మేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికాలో రియల్ ఎస్టేట్ ఇప్పుడు సంక్షోభంలో ఉంది. అందుకే అమ్ముకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ**
**స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**
**సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు**
**సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం-2025**
**రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన "తెలంగాణ క్రీడా విధానం-2025"ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో "తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్" పోస్టర్ ను మంత్రి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దశాబ్దకాలం నుండి విస్మరించబడ్డ క్రీడారంగం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతంగా పనిచేస్తూ, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడా విధానం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకు ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగ నిష్ణాతులు, వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధులతో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# కేంద్రం పెంచిన ఎండీఎం కుకింగ్ కాస్ట్ పై వివరణ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

ప్రైమరీ పాఠశాలలకు 1.10.2022 నుండి కేంద్ర ప్రభుత్వం 5.45 రూ చొప్పున ఎండీఎం ధరలను నిర్ణయించింది. అయితే దానికి రాష్ట్ర ప్రభుత్వం 0.43 రూలను అడిషనల్ మేను కుకింగ్ కాస్ట్ గా మంజూరు చేస్తూ, ప్రైమరీ కి మొత్తం కుకింగ్ కాస్ట్ గా 5.45హొ ం 0.43 = 5.88 రూ గా నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది యూపీ, హై స్కూల్స్ కు కేంద్రం 8.17 రూ 1.10.2022 నుండి నిర్ణయిస్తే దానికి రాష్ట్ర ప్రభుత్వం అడిషనల్ మేను కుకింగ్ కాస్ట్ గా 0.40 రూ మంజూరు చేస్తూ మొత్తం కుకింగ్ కాస్ట్ గా 8.17 ం 0.40 = Rs. 8.57% గా నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఇందులో ఇప్పుడు ప్రైమరీ కి రూ.6.19 చొప్పున, యూపీ, హై స్కూల్స్ కు రూ.9.26 చొప్పున కేంద్రం పెంచింది. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం ఎండీఎం మేను కుకింగ్ కాస్ట్ పెంపు పై ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదు.

# ఎమ్మెల్యేల అనర్హతకేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

10మంది ఎమ్మెల్యేల అనర్హత తేల్చాలని స్పీకర్‌కుఆదేశం 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారన్న కోర్టు ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదన్న సుప్రీంకోర్టు విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చన్న సుప్రీం పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని.. అభిప్రాయపడ్డ సుప్రీంకోర్టు ధర్మాసనం హైకోర్టుడివిజన్ బెంచ్ తీర్పును కొట్టివేసిన సుప్రీం ఎమ్మెల్యేల ఫిరాయింపులపై గతంలో కేటీఆర్ రిట్ పిటిషన్ స్పెషల్ లీవ్ పిటిషన్లు వేసిన వివేకానందగౌడ్, కౌశిక్

# "కంప్యూటర్ సైన్స్ కు మార్కెట్లో కృత్రిమ భూమ్ సృష్టి !

**విద్యార్థుల భవిష్యత్తుకి భరోసా లేని సిఎస్సి..?"**
**"బీటెక్ పాసైతే ఉద్యోగమా..?**
**లేక కేవలం డిగ్రీ పత్రమా..?"**
**"ఐటీ బూమ్ అనేది వాస్తవమా..? లేక**
**కళాశాలల కల్పిత పుంతల పంటనా..?**
**"ఏఐ వచ్చాక ఉద్యోగాలు పోతుంటే ,ఐటీ అంతా లక్షలు వెచ్చించి డిగ్రీలు ఎందుకు..?"**
**డిగ్రీలు లక్షలవుతుంటే%ొ% ఉద్యోగాలు ఎందుకు వందలో కూడా లేవు?"**
**"కంప్యూటర్ సైన్స్ డిగ్రీ..!**
**ఫీజులు వసూలు చేసే మాయాశాస్త్రమా?"**
**"ఐటీ విద్యలో వాస్తవాలు ఎక్కడ?**
**వంచన గురిజేస్తున్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యం వెర్రి చేష్టలా?"**
**చుంచు కుమార్ప్రజా ధర్మ పార్టీరాష్ట్ర అధ్యక్షులు**





హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ జులై 31:

"ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఐటీ, డేటా సైన్స్, ఏఐ, ఏఐఎంఎల్ ఏ ఐ డి ఎస్ గ్రూపులలో బీటెక్ పూర్తి చేస్తూ కళాశాల నుండి పట్టభద్రులై బయటికి వస్తారు . కానీ వారిలో ఉద్యోగాలు ఎంతమంది పొందుతున్నవారు తక్కువ శాతం మాత్రమే అని మీరు ఏ కళాశాల గాని ప్రైవేట్ యూనివర్సిటీలో కాని అడిగిన అక్కడ అధ్యాపకులే చెప్తారు.

ఆన్లైన్, ఆఫ్లైన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు రూపంలో ఇచ్చే గందరగోళపు హామీలు నిజానికి ఆచరణలో లేవు. నాణ్యత లేని బోధన, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా లేని విద్య, మారుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిస్థితుల్లో ఉద్యోగాలు తగ్గిపోవడమే కాదు - విద్యార్థుల ఆశలు కూడా నీటిపై ఆవిరి అవుతున్నాయి. ఈ నేపథ్యంతో, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి చుంచు కుమార్ చేసిన విశ్లేషణను ఆధారంగా తీసుకుని వాస్తవాలపై ప్రజల దృష్టిని తీసుకువచ్చారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ప్రతి సంవత్సరం 5 లక్షల మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏఐడీఎస్, డాటా సైన్స్ గ్రూపుల్లో పట్టాలు పొందుతున్నారు.

కానీ ఉద్యోగ అవకాశాలు 5%-10% లోపలే మిగులుతున్న వాస్తవం.

క్యాంపస్ సెలెక్షన్లు చాలావరకు " వారి యొక్క జీతా బత్యాలు నెలకు 10,000%-20,000 లోపు.

అమెరికా, యూరప్ దేశాల్లో ఐటీ ఉద్యోగాలు తగ్గిపోతున్నా ఇక్కడ మాత్రం కల్పిత ' కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో బూమ్' పండగ కృత్రిమ సృష్టి అని స్పష్టం చేశారు .

ప్రైవేట్ కళాశాలలు భారీ ఫీజుల వసూలుతో విద్యార్థులను తప్పుదారి పట్టిస్తున్నాయన్న ఆరోపణలు.

ఏఐ ప్రభావం వల్ల ఇప్పటికే అనేక ఉద్యోగాలు కనుమరుగవుతున్న వేళ, ఇలాంటి మార్కెట్‌లో విద్యార్థులకు భవిష్యత్ ఏమిటి?

విద్యార్థులు, తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించండి !

డిగ్రీ తర్వాత ఉన్న భవిష్యత్తు స్పష్టంగా కనిపించకపోతే - లక్షల రూపాయలు ఖర్చు చేయడం అర్థవంతమా?

నాణ్యమైన బోధన ఉన్నదా? పరిశ్రమ అవసరాలనుబట్టి విద్యారూపకల్పన జరుగుతుందా?

ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు లభించకపోతే - 'బూమ్' అనేది కేవలం వాణిజ్యపు వలే !"

# ఏపీపీఎస్సీ (ఏ పి పి ఎస్ సి) స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణలో కీలక సంస్కరణకు ప్రభుత్వం ఆమోదం

**ఇకపై ప్రతి ఉద్యోగానికి ప్రిలిమ్స్, మెయిన్స్ రెండు పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు.**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 31**




ఏపీపీఎస్సీ (ఏ పి పి ఎస్ సి) స్క్రినింగ్ పరీక్ష నిర్వహణలో కీలక సంస్కరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో స్క్రినింగ్ పరీక్ష నిర్వహణకు అనుసరిస్తోన్న విధానంలో ఏపీపీఎస్సీ మార్పు చేసింది. అభ్యర్థుల సంఖ్య 25 వేలు మించినప్పుడు స్క్రినింగ్ టెస్ట్ నిర్వహించే విధానాన్ని రద్దు చేసింది. ఉద్యోగాల ఖాళీల సంఖ్య కంటే అభ్యర్థుల సంఖ్య 200 రెట్లు మించినపుడే ఇకపై స్క్రినింగ్ పరీక్ష నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఏపీపీఎస్సీ చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో వేగంగా ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టేందుకు ఏపీపీఎస్సీకి వెసులుబాటు కలగనుంది. ప్రతి ఉద్యోగానికి ప్రిలిమ్స్, మెయిన్స్ రెండు పరీక్షలు రాయాల్సిన అవసరం ఉండదు. తక్కువ సమయంలో ఎక్కువ ఉద్యోగ నియామకాలు చేసే అవకాశం నియామక సంస్థకు లభిస్తుంది. నూతన విధానంతో నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది.

# భారీ కమర్షియల్ స్థాపనలకు మున్సిపల్ అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు ప్రశ్న, ట్రాఫిక్ నియంత్రణకు భంగం ఆందోళన అధికారులపై ప్రజల ఆగ్రహం....





మేడ్చల్ మల్కాజిగిరి జులై, 31నివాస్ న్యూస్ ప్రతినిధి:- నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న కె.పి.ఎన్ ఫ్రెష్ సూపర్ మార్కెట్‌కి ఎటువంటి పార్కింగ్ స్థలం లేకుండానే మున్సిపల్ అధికారులు అనుమతులు ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రోడ్డుపైనే బండ్ల పార్కింగ్ - రాకపోకలకు తీవ్ర ఇబ్బంది

నాగారం నుండి ఘట్కేసర్ వెళ్లే ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే రాంపల్లి వరకు 100 ఫీట్ల రోడ్డు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఒకే వైపు రహదారి అందుబాటులో ఉండగా, సూపర్ మార్కెట్‌కు వచ్చిన వినియోగదారులు రోడ్డుపైనే బండ్లు పార్క్ చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనుమతులు ఎలా..? - ప్రజల ప్రశ్న

పార్కింగ్ స్థలం లేకుండా ఇలాంటి భారీ కమర్షియల్ స్థాపనలకు మున్సిపల్ అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇది ట్రాఫిక్ నియంత్రణకు భంగం కలిగించే అంశమని, రానున్న రోజుల్లో మరింత ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులపై ప్రజల ఆగ్రహం




"రోడ్డుపై బండ్లు నిలిపే పరిస్థితి రోజురోజుకూ తీవ్రమవుతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు వీధిలో నడవడానికి కూడా భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి" అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు నివారించేందుకు కె.పి.ఎన్ సూపర్ మార్కెట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే తమ అనుమతులపై సమీక్షించాలని కోరుతున్నారు.

ప్రజల భద్రత, వాహనాల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న ఈ అంశంపై మున్సిపల్ అధికారులు తక్షణ స్పందననిచ్చి పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు హితవు పలికారు.

# స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి: సిఐటియు

మార్కాపురం : ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారాలు మరింతగా మోపేందుకు సిద్ధమ య్యారని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రతి వినియోగ దారుడూ వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ విజ్ఞప్తి చేశారు. సిఐటియు మార్కాపురం పట్టణ కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకిస్తు న్నారని అన్నారు. ప్రభుత్వం బలవంతంగా అమర్చేందుకు ప్రయత్నించడం సరికాదని, తక్షణమే స్మార్ట్ మీటర్లను అమర్చే ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ విద్యుత్ మీటర్లలో భారీగా మార్పులు రాబోతున్నా యని హెచ్చరించారు. పీక్ అవర్ పేరుతో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న సమయంలో అధిక బిల్లు వసూలుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. రెండు కోట్ల స్మార్ట్ మీటర్లను రాష్ట్రంలో బిగింపునకు అదానీ కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చారన్నారు. స్మార్ట్ మీటర్ల అమరికతో రూ.25 వేల కోట్ల మేర ప్రజలపై అదనపు భారం పడుతుందని చెప్పారు. అదానీ కంపెనీతో జరిగిన సెకీ ఒప్పందం రద్దు చేయాలని, అదానీ కంపెనీ లాభం కోసం ఇలాంటి చర్యలకు పూనుకోవడాన్ని ఆయన ఖండించారు. వివిధ రాష్ట్రాలలో ప్రతి ఇంటికి అదానీ మీటరు బిగించాలని మోడీ ప్రభుత్వం హుకుం జారీ చేయగా మన రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం గుడ్డిగా సంతకం పెట్టిందన్నారు. ఇదే టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిందని గుర్తు చేశారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని కూడా పిలుపు ఇచ్చిందన్నారు. అప్పుడు లేని ప్రయోజనం ఇప్పుడేమైనా వచ్చిందా అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన రోజులు రాబోతున్నాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆయన ప్రస్తుతం దేశంలో డైనమిక్ సీఎం

**చూడండి ప్రజలతో ఎంత చక్కగా మమేకం అయి పోతున్నారో**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 31**

ప్రజలు కూడా చూడండి ఎంతో ప్రేమగా " లవ్ యు మామ" అని సొంత మేనమామని పిలిచినట్లు పిలుచుకుంటున్నారు. ఇదే కదా కావాల్సింది. నాయకుడు అంటే ఎదో పై నుంచి దిగొచ్చినట్లు ప్రవర్తించడం కాదు. నేను ప్రజలలో ఒక్కడిని, వాళ్ళ సేవకుడిననేలా ఉండాలి. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ....

# రాష్ట్రస్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలకు ఎంపిక,


**మందమర్రి పట్టణ" కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్" విద్యార్థుల ఎంపిక , పట్టణ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా ఘన సన్మానం.**




**ముందు మరి నివాస్ న్యూస్ జూలై 31**

గురువారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయి కి ఎంపికయ్యారు. ఈనెల 28 జూలై సోమవారం రోజున జిల్లాలోని లక్షక్ పేట్ పట్టణంలోని మాత్మ గాంధీ జ్యోతిబాపూలే పాఠశాల మైదాన ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నుండి దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొనగా.. హోరాహోరిగా సాగిన, ఈ పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారు. అండర్ -16 జావెల్లింగ్ త్రో.. లో దురిశెట్టి నిశాంత్ అదేవిధంగా ..అండర్ - 14 లో షహబాజ్ లు అత్యంత ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించి, జిల్లాకు అదేవిధంగా తమ పాఠశాలకు వన్నె తెచ్చారు. ఈ సందర్భం గా.. ఈ ఇరువురి విద్యార్థులను మందమరి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి ,ఎస్సై రాజశేఖర్లు సన్మానించారు. ఈ సందర్భంగా ..వారు మాట్లాడుతూ.. ఆటలలో ఎప్పుడూ. ముందుండాలని ,ఆటలతో గొప్ప - గొప్ప ఉద్యోగాలు సాధించవచ్చని,ఆటలతో సంఘంలో విలువలు పెరుగుతాయని, ఆగస్టు మాసంలో హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి, పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ,మందమర్రి పట్టణానికి గొప్ప పేరు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ..కోచ్ "రాం వేణును అభినందించారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాం వేణు ,ప్రధానోపాధ్యాయులు గుణవతి ,సీనియర్ ఉపాధ్యాయులు మోకనపల్లి బద్రి, శ్రీజ, షరీనా, శివాని, సదానంద, కృష్ణ మోహన్, వెంకటస్వామి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# రూ.70 వేలు జీతం తీసుకుంటూ ELEVEN స్పెల్లింగ్ రాయలేకపోయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

అధికారులు తనిఖీల్లో స్పెల్లింగ్ రాయమని అడిగితే తప్పుగా రాసిన ఉపాధ్యాయుడు ఛత్తీస్‌గఢ్ - కేవలం చతిస్గఢ్ కాదు ఆంధ్ర తెలంగాణలో సాధ్యమైనంతవరకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు స్కూలుకు వెళ్లడం హాజరు పెట్టుకోవడం స్థానికంగా ఉన్న వరి పొలాలు కౌలుకు చేయడం, ఎల్ఐసి లు పట్టించుకోవడం ,వడ్డీ వ్యాపారం నడపడం ఫ్లాట్ల బిజినెస్ చేయడం, ఇదే తంతు కొనసాగుతుంది దీని మీద ప్రభుత్వాలు చర్య తీసుకోవాల్సి ఉంది.

# సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తా

యలమంచిలి : రైతాంగానికి సేవలందిస్తూ చించినాడ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆ సొసైటీ నూతన ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రుద్రరాజు సత్యనారాయణరాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం టిడిపి మండలాధ్యక్షులు మామిడిశెట్టి పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన సభలో సత్యనారాయణరాజు మాట్లాడుతూ గతంలో మాజీ ఎంఎల్ఎ ఆర్ఎస్, మాజీ సర్పంచి, సొసైటీ మాజీ ఛైర్మన్ సూర్యనారాయణరాజుతోపాటు పలువురు ప్రముఖులు చించినాడ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. సూర్యనారాయణరాజు వంటి నాయకుడైతే రూ.కోట్లు ఖరీదు చేసే తన సొంత స్థలాన్ని కూడా సొసైటీ నిర్మించడానికి ఉచితంగా దానం చేశారని, వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో చించినాడ సొసైటీని మంత్రి నిమ్మల సహకారంతో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తానని చెప్పారు. సత్యనారాయణరాజుతోపాటు సభ్యులుగా కొప్పునీడు వెంకట సత్యనారాయణ, కవురు శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆరుమిల్లి రామశ్రీనివాస్, రామభద్రరాజు, మాజీ సర్పంచి రుద్రరాజు సత్యనారాయణరాజు, రుద్రరాజు పెద్దవర్మ, రుద్రరాజు చిన్న వర్మ, యలమంచిలి సొసైటీ అధ్యక్షులు బొప్పన హరికిషోర్ పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు హాజరై నివాళ్లు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న



**మంగపేట మండలం నివాస్ న్యూస్ జూలై 31**

గురువారం 31 రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి - స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరీ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు ఈరోజు తాడ్వాయి మండల కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్ గారి అమ్మ ఎల్లక్క కొద్దీ రోజుల క్రితం అనివార్య కారణాల వల్ల స్వర్గస్థులు అవ్వగా ఈరోజు వారి నివాసం వద్ద దశదిన కర్మలకు హాజరై వారి చిత్ర పఠనికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ఈ కార్యక్రమం లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, కన్నాయి గూడెం అధ్యక్షులు అప్సర్ పాషా, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బడిశా ఆదినారాయణ, కబ్బాక లక్ష్మన్, లక్ష్మిపతి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం పేరు ఖరారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 31**

పథకానికి ' స్త్రీ శక్తి ' అని పేరు పెట్టిన ప్రభుత్వం.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జారీ చేసే టికెట్లపై లి" స్త్రీ శక్తి లి అని ముద్రణ.. ఆగస్టు 15నుంచి అమల్లోకి రానున్న స్త్రీ శక్తి పథకం

# అనారోగ్యంతో మృతి చెందిన ఎం.డి అఫ్జల్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి - మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగు జ్యోతి



**ములుగు నివాస్ న్యూస్ జూలై 31**

గురువారంరోజు ములుగు మండలం లోని జాకారం గ్రామానికి ఎం.డి జానీ తండ్రి ఎం.డి అఫ్జల్ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఆమె అన్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు... కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, దాసరి రమేష్,ఎంపిటిసిల జిల్లా ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, వేల్పుల సత్యం, గండి కుమార్, గరిగే రఘు, బైకాని సాగర్, ఉయ్యాల భద్రయ్య, మాదం సాగర్, దూడబోయిన శ్రీనివాస్,తోట మల్లయ్య, మామిడిశెట్టి పెద్ద మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్రవ్యాప్త జనహిత పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో, ఆందోల్ నియోజకవర్గం లోని సంగుపేట ఎక్స్ రోడ్ ఆగస్టు 1 న సాయంత్రం నాలుగు గంటలకు జనహిత పాదయాత్ర కార్యక్రమం ఆగస్టు 2వ తేదీన శ్రమదాన కార్యక్రమం , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగును. కావున సంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జులు, వివిధ హోదాలలోని నామినేటెడ్ పోస్టుల్లో కలవారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల మరియు పట్టణ అధ్యక్షులు,అలాగే ప్రజా ప్రతినిధులు, మహిళ యువజన విభాగానికి సంబంధించిన వారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

# ఇన్ఫోసిస్ అదిరిపోయే శుభవార్త 20 వేల నియామకాలు వేతనాల పెంపు, బోనస్‌పైనా ప్రకటన

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

భారతీయ ఐటీ రంగంలో నియామకాలు.. వేతన పెంపుదలపై.. ఎన్నో సందేహాలు నెలకొన్న తరుణంలో దేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ నుంచి శుభవార్త అందింది. తాజాగా విడుదల చేసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాల సమయంలో కీలక ప్రకటన చేసింది. కంపెనీ ఉన్నతాధికారులు.. ఉద్యోగ నియామకాలు, వేతనాల పెంపుదల, బోనస్‌లపై కీలక ప్రకటనలు చేశారు. ఈ త్రైమాసికంలో ఉద్యోగులకు 'అధిక' వేరియబుల్ పే (బోనస్) చెల్లించినట్లు, భవిష్యత్తులో నియామకాలు కొనసాగుతాయని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జయేష్ సంఘరాజ్‌కా బుధవారం తెలిపారు. ఈ పరిణామాలు ఐటీ ఉద్యోగార్థులకు.. కంపెనీలోని ప్రస్తుత ఉద్యోగులకు ఆశల్ని రేకెత్తించగా, అట్రిషన్ రేటు (ఉద్యోగం వదిలి వెళ్లే వారి సంఖ్య) పెరుగుదల మాత్రం కొంత ఆందోళన కలిగిస్తోంది. వేతనాల పెంపుపై కీలక ప్రకటన చేసిన ఇన్ఫోసిస్.. గతేడాది వేతనాల పెంపు ఆలస్యం కాగా.. దానిని ఈ ఏడాదిలో విడుదల చేసినట్లు వెల్లడించింది. 2025 జనవరి నుంచి మొదటి దశ వేతన పెంపు అమల్లోకి వచ్చిందని.. ఇదే సమయంలో 2025, ఏప్రిల్ 1 నుంచి రెండో విడత అమలైందని స్పష్టం చేసింది. అయితే తదుపరి వేతనాల పెంపుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని కంపెనీ ఉన్నతాధికారి సీఎఫ్ఓ సంఘరాజ్‌కా వెల్లడించారు. ఈ క్రమంలోనే ప్రస్తుత త్రైమాసికంలో ఉద్యోగులకు 'అధిక' వేరియబుల్ పే చెల్లించినట్లు తెలిపారు. టీసీఎస్ కూడా దాదాపు 70 శాతం మంది జూనియర్లకు 100 శాతం వేరియబుల్ పే చెల్లించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇన్ఫోసిస్ కూడా ఇదే బాటలో గుడ్‌న్యూస్ చెప్పింది.

పెరిగిన అట్రిషన్ రేటు..




జూన్ 2025లో స్వచ్ఛందంగా ఉద్యోగం వదిలి వెళ్లే వారి రేటు (సిబ్బంది వలసల రేటు) 14.4 శాతానికి పెరిగింది. ఇదే ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడ ఇతర ప్రత్యర్థి కంపెనీల్లోకి వెళ్తున్నారన్నమాట. 2025 జూన్ 30 నాటికి కంపెనీలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,23,788 గా ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే ఉద్యోగుల సంఖ్య 8 వేలకుపైగా పెరిగింది. ప్రస్తుత ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 9 శాతం పెరిగి రూ. 6,921 కోట్లకు చేరుకుంది.

20 వేల నియామకాలు..

ఇక్కడ ఇన్ఫోసిస్ చెప్పిన శుభవార్త ఏంటంటే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 20 వేల మంది ఫ్రెషర్లను (తాజా ఉత్తీర్ణులు) నియమించుకోనున్నట్లు వెల్లడించింది."మీరు మా నియామకాల సంఖ్యలను చూస్తే, మా మొత్తం ఉద్యోగుల సంఖ్య ఈ సమయంలో స్థిరంగా ఉంది. ఇంకా మా వినియోగం 85 శాతం వద్ద గరిష్ట స్థాయికి చేరుకుంది. కాబట్టి, మేము నియామకాలు కొనసాగిస్తాము. సంవత్సరం ప్రారంభంలో మేము ప్రకటించిన దానికి అనుగుణంగా నియామకాలు కొనసాగిస్తామని మేము ఆశిస్తున్నాం." అని జయేష్ సంఘరాజ్‌కా అన్నారు.

# ఉపఎన్నికలు ఖాయం, సిద్ధంగా ఉండండి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

ఎమ్మెల్యేల అనర్హత అంశం పైన సుప్రీం కోర్టు తీర్పు కీలకంగా మారుతోంది. అనర్హత పిటీషన్ ల పై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

అనర్హత పిటీషన్ల పైన సుదీర్ఘ విచారణ జరిగింది. తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం.. ఈ రోజు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం నేడు తీర్పు వెలువరించారు. ఈ తీర్పు పైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేసారు.


బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇది ఓ చారిత్రాత్మక తీర్పుగా అభివర్ణించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు నిరూపించిందని కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా పాంచ్ న్యాయం పేరుతో పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు.



ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీం కీలక ఆదేశాలు, ఇక. రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే తాను చెప్పిన నీతులకు కట్టుబడి ఉండాలని కేటీఆర్ సవాల్ విసిరారు. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదన్నారు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో ఈ కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏళ్ల తరబడి పిటిషన్లను పెండింగ్‌లో పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. సుప్రీం తాజా తీర్పుతో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది.

# ప్రయాణికుల ప్రాణాలు తీస్తున్న చిరువ్యాపారస్తులు అటువైపు కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు..





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాజులై, 31 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపల్ పరిధిలో ఐకమ్ నుండి బండ్లగూడ మధ్యలో మెన్ రోడ్లో ఇరు పక్కల ఎలాంటి పర్మిషన్లు లేకుండా చిరు వ్యాపారులు చిన చిన్ని షెడ్లు వేసుకొని వ్యాపారం సాగిస్తున్న క్రమములో కొనడానికి వచ్చే వహణ దారులు వాహనాలను రోడ్ పైననే నిలపడం వలన పలుమార్లు ఆక్సిడెంట్లు జరిగాయి. అందువలన వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు.




# కలెక్టర్ సార్‌కే సమస్యలు చెబుదాం

**గురుకుల పాఠశాల విద్యార్థుల పాదయాత్ర తాగేందుకు బోరు నీళ్లు.. అన్నంలో పురుగులు 50 రోజులుగా ఆందోళన చేస్తున్నా స్పందన లేకపోవడంతో రోడ్డెక్కిన విద్యార్థులు విషయం తెలిసి హాస్టల్‌కు అదనపు కలెక్టర్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ**



**జోగులాంబ గద్వాల జిల్లా నివాస్ న్యూస్ జూలై 31**

అలంపూర్ చౌరస్తా, జూలై 30 తమ సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని, తమ గోడును ఏకంగా కలెక్టర్ సార్‌కే చెప్పుకొంటామంటూ గురుకుల పాఠశాల విద్యార్థులు పాదయాత్రగాబయలుదేరారు. పోలీసులు నచ్చజెప్పినా ససేమిరా అన్న విద్యార్థులు అడుగు ముందుకే వేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామ శివారు అలంపూర్ చౌరస్తాలోని మహాత్మా జ్యోతిభా ఫూలే బాలుర గురుకుల పాఠశాలను ఆరేళ్లుగా ఓ ప్రైవేటు భవనంలో కొనసాగిస్తున్నారు. 5 నుంచి 10వ తరగతి వరకు 480 మంది, ఇంటర్‌లో 80 మంది కలిపి మొత్తం 560 మంది ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. తమకు కనీస సౌకర్యా లు కల్పించాలని 50 రోజులుగా మొత్తుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటూ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. ఏకంగా జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి తమ గోడును వెళ్లబోసుకుంటామంటూ తొమ్మిదవ, పదవ తరగతికి చెందిన 59 మంది విద్యార్థులు బుధవారం రోడ్డెక్కారు. 45 కి.మీ. దూరంలో ఉన్న కలెక్టరేట్‌కు పాదయాత్ర చేపట్టారు. పోలీసులు వచ్చి నచ్చజెప్పినా విద్యార్థులు వినలేదు. సుమారు 9కి.మీ. వరకు వెళ్లారు. ఈ క్రమంలో విద్యార్థులు తమ సమస్యలపై ఏకరువు పెట్టారు. 50 రోజులుగా తాము బోరునీరే తాగుతు న్నామని, ఉపాధ్యాయులు మాత్రం ఫిల్టర్ నీళ్లు తాగుతున్నారని, తమకు సరిపడా మరుగుదొడ్లు కూడా లేవని, దీంతో బహిర్భూమికి బయటకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న 16మరుగుదొడ్లను మరమ్మతు పేరిట భవన యజమాని మూసివేయించారని ఆరోపించారు. ఈ మధ్య తాము తింటున్నఅన్నంలో పురుగులు వస్తున్నాయని చెప్పినా.. పట్టించుకోవడంలేదని వాపోయారు. మళ్లీ జోక్యం చేసుకున్న ఉండవల్లి, మానవపాడు ఎస్సైలు శేఖర్, చంద్రకాంత్.. మరికొంతమంది పోలీసులు కలిసి.. ఇటిక్యాలపల్లి స్టేజీ వద్ద విద్యార్థులను సముదాయించారు. మీ సమస్యలు వినేందుకు జిల్లా అధికారులే మీ వద్దకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తామని పోలీసు అధికారులు హామీ ఇచ్చి అతి కష్టంమీద వారిని ఓ డీసీఎంలో ఎక్కించి తిరిగి పాఠశాలకు తీసుకొచ్చారు.

# 13 ఏళ్ల బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో వివాహం!

## రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ఘటన




**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూలై 31**

8వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల బాలికకు చేవెళ్ల మండలం కందివాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్(40)తో మే 28న బాల్య వివాహం బాలికకు అత్తగారింటికి వెళ్లేందుకు ఇష్టం లేకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం ఉపాధ్యాయులు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన అధికారులు బాలికకు వివాహం చేసిన వారిపై కేసు నమోదు బాలికను సఖి సెంటర్‌కు తరలింపు.

# తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సంచలన తీర్పు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలి మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు తమ వద్ద పెండింగ్‌లో ఉంచుకోవడం సరికాదన్న సుప్రీం.

# వెలుగులోకి వస్తున్న సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ దారుణాలు

## బీరు, బిర్యానీ ఇచ్చి బిచ్చగాళ్ల వీర్యంపోర్న్ వీడియోలు చూపించి స్పెర్మ్ సేకరించిన సృష్టి!




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 31**

హైదరాబాద్‌లోని ప్రైవేట్ స్పెర్మ్ బ్యాంక్‌లో వీర్యం కోసం బిచ్చగాళ్లు, అమాయకులను లక్ష్యంగా చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. వారికి డబ్బులు, బీరు, బిర్యానీ ఇచ్చి బలవంతంగా పోర్న్ వీడియోలు చూపించి వీర్యం సేకరించారని ఆరోపణలు వెలువడినట్టు చెబుతోంది. సృష్టి పేరుతో నడుస్తున్న ఈ క్లినిక్‌కి సంబంధించిన కార్యకలాపాలపై ప్రారంభమయిన దర్యాప్తు.

# కోరిక తీర్చాలంటూ మహిళా వి ఆర్ ఓ ఇంటికెళ్లిన ఎం ఆర్ ఓ

## ఏపీ లోని తిరుపతి జిల్లాలో కామాంధుడైన ఓ ఎం ఆర్ ఓకు బడితెపూజ



**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ జూలై 31**

నాయుడు పేటలో నివాసం ఉండే మహిళా వీ. ఆర్.ఓ ను కొన్నేళ్లుగా అతడు లైంగికంగా వేధిస్తున్నాడు. 'మీ ఇంటికి వస్తా, కోడికూర వండిపెడతావా? అడిగింది ఇస్తావా?' అని మెసేజ్ లు పెట్టాడు. నిన్న బరితెగించి ఆమె ఇంటికి వెళ్లాడు. దుస్తులు విప్పి తన కోరిక తీర్చాలంటూ వేధించాడు. దీంతో VRO తన తల్లికి సమాచారం ఇచ్చింది. ఆమె వచ్చి అతడిని చితకబాదిన వీడియో వైరల్ అవుతోంది.

# ప్రజాయుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతి సభ 2025 ఆగస్టు 6న






**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**

మధ్యాహ్నం 2 గంటల నుంచి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరుగుతుంది. జీవితాంతం ప్రజల కోసం ఆడి పాడిన గద్దర్ ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం నిరంతరం పోరాడారు. సాంఘిక ఆర్థిక అసమానతలు పోవాలనీ, మనుషులందరూ సమానులని ప్రకృతి సహజ వనరులపై అందరికీ సమాన హక్కులుండాలని నినదించారు. ఆ క్రమంలో ప్రజల ఆత్మగౌరవ పతాకగా నిలిచారు.

ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన జరుగు వర్ధంతి సభలో ప్రజా ప్రతినిధులు, సినీ ప్రముఖులు, మేధావులు, రచయితలు, కళాకారులు తమ సందేశాలనిస్తారు. అలాగే వివిధ ప్రజా సంఘాల నేతలు, తెలంగాణ ఉద్యమ కారులు, పాత్రికేయులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ సందేశాలు ఇస్తారు.

దేశంలో వర్తమాన రాజకీయ పరిస్థితుల్లో పౌర ప్రజాస్వామ్య హక్కులు కాలరాయబడుతున్న పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించారు. ప్రస్తుత పరిస్థితుల్లో గద్దర్ చూపిన మార్గంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవటం కోసం ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఈ నేపథ్యంలోంచే... ఈ రెండవ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగాన్ని కాపాడుకుందా, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సే నోటు డ్రగ్స్ అనే నాటికలను ప్రత్యేకంగా ప్రదర్శించటం జరుగుతుంది. అలాగే... గద్దర్ రాసిన సాహిత్యంలోంచి సామాజిక ఆర్థిక అసమానతలపై రాసిన పాటల ప్రదర్శన ఉంటుంది.

గద్దర్ సమగ్ర సాహిత్యాన్ని ప్రచురించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న గద్దర్ ఫౌండేషన్ రెండో వర్ధంతి సందర్భంగా,, గద్దర్ రాసిన మా పల్లె, ప్రతి పాటకు ఒక కథ ఉంది పుస్తకాల ఆవిష్కరణ ఉంటుంది.

రెండో వర్ధంతి సందర్భంగా గద్దర్ జీవితాంతం చేసిన కృషి, ఆచరించిన విలువలపై ఆయన స్మృతిలో అనేమంది కవులు, కళాకారులు, రచయితలు రచనలతో రూపుదిద్దుకొన్న గద్దర్ యాదిలో పాలధార పాట పుస్తకాన్ని ఆవిష్కరించ బోతున్నాం.

గద్దర్ ఆశయ అభిమానులు, కవులు కళాకారులు, ప్రజలు గద్దర్ రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం.

సూర్యకిరణ్, S/O గద్దర్ గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి.

# భద్రాచలంలో రఘురామ రెసిడెన్సీలో సీక్రెట్ కెమెరాలతో వీడియోలు తీసి బ్లాక్మెయిల్ చేస్తున్న వ్యవహారం.

## భద్రాచలంలో లవర్‌ను బెదిరించిన లాడ్జి సిబ్బంది




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూలై 31**

భద్రాచలంలో ఓ ప్రేమ జంట లాడ్జిలో ఏకాంతంగా గడిపేందుకు వెళ్లారు. లాడ్జిలో సీక్రెట్ కెమెరాలతో వీడియోలను రికార్డు చేశారు. ఆ న్యూడ్ వీడియో ప్రేమ జంటకు చూపి వారి దగ్గర నుంచి డబ్బుల్ని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రేమికుల ఎంజాయ్‌మెంట్ అంటే ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. సమయం దొరికితే చాలు ఎక్కడో ఒక దగ్గరకు వెళ్లి ఎంజాయ్ చేయాలని ఆలోచిస్తుంటారు. తాజాగా ఓ ప్రేమ జంటకు లాడ్జి సిబ్బంది పెద్ద షాకే ఇచ్చారు. అంతేకాదు వేధింపులకు గురి చేసి డబ్బులు తీసకుంటున్నారు. ఈ సంఘటన తెలంగాణలోని భద్రాచలంలో చోటు చేసుకుంది. స్థానిక సమాచారం ప్రకారం.. ఓ ప్రేమజంట లాడ్జిలో ఏకాంతంగా గడిపేందుకు వెళ్లారు. ఆ ఇద్దరు సరదాగా గడిపిన వీడియోలను తీసి లాడ్జి సిబ్బంది డబ్బులు ఇవ్వాలంటూ వేధింపులకు గురి చేశారు.లాడ్జిలో సీక్రెట్ కెమెరాలతో వీడియోలను రికార్డు చేశారు. ఆ న్యూడ్ వీడియో ప్రేమ జంటకు చూపి వారి దగ్గర నుంచి డబ్బుల్ని డిమాండ్ చేశారు. ఇటీవల శ్రీ రాఘవ రామ రెసిడెన్సీలో ఈ ప్రేమ జంట గడిపారు. ఆ సమయంలో కూడా డబ్బులు డిమాండ్ చేయడం వలన సమస్య పెద్దదవకుండా ప్రేయసి బంగారం అమ్మేసి డబ్బులు ఇచ్చాడు ప్రేమికుడు. అంతటితో అగని సిబ్బంది మళ్లీ డబ్బులు కావాలని వేధింపులకు గురి చేస్తున్నారు. వారి వేధింపులు తట్టుకోలేక జరిగిన అన్యాయపై ఆ ప్రేమ జంట ఏం చేయాలో అర్థం కాక తీవ్ర మనో వేదనకు గురయ్యారు. ఒకరినొకరు ప్రేమించుకుంటున్న వీరు వ్యక్తిగత జీవితం గడిపేందుకు వెళ్లి ఇలా లాడ్జి సిబ్బంది వేదింపులకు గురయ్యారు.అంతేకాదు ఈ వీడియోలను యువతుడికి పంపించి.. ఆందోళనకు గురి చేశారు. ఈ ప్రైవేట్ వీడియోలను ఇంటర్నెట్‌లో పెడతామని బెదిరించి.. లక్ష రూపాయల డబ్బు డిమాండ్ చేశారు. ప్రియురాలితో ఉన్న వీడియో చూసి యువకుడు కంగారుకు గురయ్యాడు. కానీ డబ్బు ఇచ్చినా కూడా సిబ్బంది ఆశ తీరలేదు మళ్లీ లాడ్జి అగంతకులు వేధింపులు చేయటం మొదలు పెట్టారు. డబ్బు ఇచ్చిన తర్వాత వీడియోలను డిలిట్ చేయాల్సింది పోయి మరోసారి బెదిరింపులకు పాల్పడటం ప్రేమికులను మరింత ఆందోళనకు గురయ్యారు. ఏం చేయాలో అర్థంకాని పరిస్థితిలో ప్రేమికులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసి.. లాడ్జి సిబ్బందిని విచారించడంతోపాటు సీసీ కెమెరాలు, ఇతర డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు

# బీఆర్ఎస్ సమరశంఖం

## మేధావులు, నిపుణులతో కేసీఆర్ మేధోమథనం
## న్యాయవాదులతోనూ సుదీర్ఘ సంప్రదింపులు
## ఇటు ప్రజా ఉద్యమం.. అటు న్యాయపోరాటం
## ద్విముఖ వ్యూహంతో గులాబీ దండు ముందుకు
## ఇప్పటికే విద్యార్థులను చైతన్యపరుస్తున్న బీఆర్ఎస్వీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 31**



బనకచర్ల ప్రాజెక్టును కట్టి, తెలంగాణను ఎండబెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తుండటం, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకరించే ధోరణిలో వ్యవహరిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తున్నది. బనకచర్ల ప్రాజెక్టును నిలువరించేందుకు ఒకవైపు క్షేత్రస్థాయిలో ప్రజలను పోరాటాలకు సమాయత్తం చేస్తూనే, మరోవైపు సుప్రీంకోర్టులో న్యాయం పోరాటం చేసేందుకు సైతం బీఆర్ఎస్ సన్నద్ధమవుతున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. ఈ ప్రాజెక్టు కారణంగా తెలంగాణకు వాటిల్లే నష్టంపై, ముందుకు వెళ్లకుండా ఏపీని, అనుమతులు ఇవ్వకుండా కేంద్రాన్ని నిలువరించేందుకు ఉన్న మార్గాలపై మేధావులు, సాగునీటిరంగ నిపుణులతో మేధోమథనం సాగిస్తున్నారు.

న్యాయవాదులతో సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణకు అన్యాయం జరగకుండా ఉండేందుకు న్యాయస్థానాల్లో ఎలా ముందుకు పోవాలనే దానిపై కార్యాచరణ రూపొందిస్తున్నారు. నేడో, రేపో సుప్రీంకోర్టులో కేసు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు,

కేసీఆర్ దిశానిర్దేశంలో గులాబీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ చర్చలు పెడుతున్నాయి. ప్రత్యేకంగా సమావేశాలను ఏర్పాటుచేస్తూ బీఆర్ఎస్ నాయకత్వం సైతం ప్రాజెక్టు కారణంగా తెలంగాణకు వాటిల్లే నష్టంపై ఆందోళన వ్యక్తంచేస్తున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలు యూనివర్సిటీలు, కాలేజీల బాట పట్టి, విద్యార్థులను చైతన్యవంతం చేస్తున్నారు. బనకచర్లతో తెలంగాణకు వాటిల్లబోయే ప్రమాదాన్ని విడమరచి చెప్తున్నారు.

**మొదటి నుంచీ ఉద్యమిస్తున్నది బీఆర్ఎస్సే**

తెలంగాణ ప్రయోజాల కోసం, నీటి హక్కుల కోసం మొదటి నుంచీ ఉద్యమిస్తున్నది బీఆర్ఎస్ ఒక్కటే. నదీజలాల్లో ఉమ్మడి పాలకులు చేస్తున్న ద్రోహాన్ని, దోపిడీని లెక్కలు సహా బట్టబయలు చేసి, ఊరూరా తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేసింది. నీటి హక్కులను విడమరచి చెప్పింది. నీళ్లనే నినాదంగా మలిచి ఉద్యమించింది. యావత్ తెలంగాణ సమాజాన్ని మమేకం చేసింది. స్వరాష్ట్రంలోనూ, పదేండ్ల పాలనలోనూ తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేకుండా పోరాడింది. సుప్రీంకోర్టు తలుపుతట్టి, కేంద్రం మెడలు వంచి, న్యాయమైన నీటివాటాల పంపిణీ కోసం సెక్షన్-3ని సాధించింది. అనేక ప్రాజెక్టులకు అనుమతులను రాబట్టింది.

ప్రాజెక్టులను పూర్తిచేసి సత్వర ప్రయోజనాలను తెలంగాణ రైతాంగానికి అందించింది. అధికారంలో ఉన్న పదేండ్లపాటు కేసీఆర్ దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఇవ్వని ప్రాధాన్యం సాగునీటి రంగానికి ఇచ్చారు. ఏటా రూ.25-26 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేసి సాగునీటి రంగ ముఖచిత్రాన్ని మార్చారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిలా చేశారు. బీఆర్ఎస్‌కు నీటి విలువ తెలుసు తెలంగాణ రైతుల క'న్నీటి' విలువా తెలుసు కాబట్టే, బనకచర్లతో ముంచుకొస్తున్న ముప్పును ముందుగానే గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ఇక్కడో మాట%ౌ% ఢిల్లీలో చంద్రబాబు బాట పట్టి కమిటీ ఏర్పాటుకు సంతకం చేసి వచ్చారు. ఈ నేపథ్యంలో బనకచర్లను నిలువరించేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధమవుతున్నది.

**రాజకీయంగా తలలు ఎగిరిపడటమే..!**

నిజానికి నదీ జలాల వివాదం తేలాలంటే దశాబ్దాల కాలం పడుతుంది. అలాంటిది దశాబ్దాల పోరాటం మరో దశాబ్దంపాటు కేంద్రంపై ఒత్తిడి ఫలితంగా ఇప్పుడు కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను తేల్చేందుకు బ్రిజేశ్ ట్రిబ్యునల్ విచారణ జరుగుతున్నది. ఇలాంటి కీలక సమయంలో బనకచర్ల వంటి చిచ్చును రేపడం బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి అడ్డుకోవాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు సహకరించడమంటే రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని కూడా బలిపీఠంపైకి ఎక్కించడమేనని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

ఇందుకు తెలంగాణ ఉద్యమాన్ని ప్రబల తార్కాణంగా చూపుతున్నారు. కృష్ణా జలాల్లో జరిగిన తీవ్ర అన్యాయాన్ని ప్రశ్నించే క్రమంలో నీటిలో పుట్టిన ఉద్యమం నిప్పులా ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఆ దెబ్బకు కాంగ్రెస్ పార్టీ బిక్కచచ్చి పదేండ్లపాటు అధికారానికి దూరమైంది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో గోదావరి జలాల్లోనూ చారిత్రక అన్యాయానికి పూనుకుంటున్నది. మరోవైపు, బీఆర్ఎస్ బనకచర్లపై జంగ్‌సైరన్ మోగించి కార్యాచరణను సిద్ధం చేసుకున్నది. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ బనకచర్లను నిలువరించేందుకు పూనుకోకపోతే రాజకీయంగా తలలు ఎగిరిపడక తప్పదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# జగన్‌కు బిగ్ షాక్. రంగంలోకి ఈడీ!

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 31**




లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఈ కేసులో నిన్న పట్టుబడ్డ రూ.11 కోట్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాల్సిందిగా సిట్‌ను కోరింది. ఈడీ ఎంట్రీతో జగన్ అరెస్ట్ అవుతారంటూ మరోసారి ప్రచారం జోరందుకుంది.

ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఈడీ ఎంట్రీ అయింది. ఈ కేసులో భాగంగా రూ.11 కోట్ల సీజ్‌కు సంబంధించిన వివరాలు కావాలని సిట్‌ను ఈడీ కోరింది. లిక్కర్ కేసులో ఇప్పటికే ఈడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. నిన్న శంషాబాద్ కాచారంలో సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్న రూ.11 కోట్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఈడీ కోరింది.

**జగన్ అరెస్ట్ అవుతారంటూ**

ఇదే కేసులో ఇప్పటికే రాజ్ కేసిరెడ్డి స్టేట్మెంట్ రికార్డు చేసిన ఈడి.. ఇటీవల చంద్ర రెడ్డి సైతం విచారించింది. తాజాగా ఈ రూ.11 కోట్లు సీజ్ చేసిన వ్యవహారంలో మరికొందరికి ఈడీ నోటీసులు ఇవ్వనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఓవైపు సిట్, మరోవైపు ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఇదిలా ఉంటే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ స్కామ్ కేసులో అసలు పాత్రధారి జగనే అంటూ కొన్ని కథనాలు వచ్చాయి. ఒకవేళ ఇప్పటికే ఈ కేసులో అరెస్టైన నిందితులు ఇచ్చే స్టేట్మెంట్ లో జగన్ పేరు వస్తే ఆయన్ను అరెస్ట్ చేస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. మరి ఈ కేసు ఎటు దారి తీస్తుందో వేచి చూడాలి.

**మరో కీలక నిందితుడు అరెస్ట్..**

లిక్కర్ స్కామ్ కేసులో మరొకరిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కీలక నిందితుడు వరుణ్‌ను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. A1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కలెక్షన్ గ్యాంగ్‌లో వరుణ్ కీలక వ్యక్తిగా గుర్తించారు.

అయితే ఈ లిక్కర్ కేసు నమోదైన వెంటనే వరుణ్‌ను కొందరు కీలక వ్యక్తులు దేశం దాటించారు. ఇప్పటికే వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఈ కేసుకు సంబంధించి వరుణ్ నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. ఇవాళ, రేపు మరికొన్ని ప్రాంతాల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డితో సహా మరో 12 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండల పరిధిలోని బంజారా గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి కట్లేరు లో గల్లంతు

**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్**

జూలై 31 గల్లంతు అయిన వారు బాధవత్ రాజు(55), భూక్యా కోటి (46), ముక్త (25)గా గుర్గింపు.. మీనవోలు బ్రిడ్జి సమీపంలో ఘటన ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టిన సి ఐ. మధు ఎర్రుపాలెం తహసిల్దార్ ఉషా శారద, ఎస్సై రమేష్ .

